సాక్షి అనంతపురం

ఆదివారం । 26 । మే । 2024



చీనీ టన్ను రూ.36 వేలు

అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం చీనీకాయలు టన్ను గరిష్ట ధర రూ.36 వేలు పలికాయి.



వైఎస్సార్ సీపీ నేతపై దాడి

బుక్కరాయసముద్రం మండలం చెన్నంపల్లిలో వైఎస్సార్ సీపీ నేత విశ్వనాథ రెడ్డిపై టీడీపీ నాయకులు దాడి చేశారు. 8లో

గరిష్టం/కనిష్టం
35.4°/22.7°

జిల్లా అంతటా శనివారం తుపాను వాతావరణం నెలకొంది. ఉష్ణోగ్రతలు తగ్గాయి. ఆకాశం మేఘావృతమై అక్కడక్కడ తేలిక పాటి వర్షం కురిసింది. గంటకు 6 నుంచి 10 కిలోమీటర్ల వేగంతో వడగాల్పులు వీచాయి.

న్యూస్‌రీల్

విద్యుత్ సంస్థకు రూ.37 లక్షల నష్టం

అనంతపురం టౌన్: గాలివాన బీభత్సానికి విద్యుత్ సంస్థకు తీవ్ర నష్టం వాటిల్లింది. శుక్ర వారం రాత్రి కురిసిన వానతో పాటు గాలికి జిల్లా వ్యాప్తంగా విద్యుత్ స్తంభాలు నేలకొరి గాయి. అనంతపురం నగరంలో 45 స్తంభాలు, కళ్యాణదుర్గం మండలంలో 39, రూరల్‌లో 22, గుత్తి సబ్ డివిజన్‌లో 34, హిందూపురంలో17, కదిరిలో 5 మొత్తం 167 విద్యుత్ స్తంభాలతో పాటు 12 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతి న్నాయి. దీంతో విద్యుత్ సంస్థకు రూ.37లక్షల నష్టం వాటిల్లినట్లు విద్యుత్ శాఖ ఎస్‌ఈ సురేంద్ర తెలిపారు.

సత్ప్రవర్తనతో మెలగాలి



ఖైదీలతో సౌకర్యాలపై ఆరా తీస్తున్న జిల్లా జడ్జి శ్రీనివాస్

కళ్యాణదుర్గం: ఖైదీలు సత్ప్రవర్తనతో మెల గాలని జిల్లా జడ్జి శ్రీనివాస్ సూచించారు. శనివారం కళ్యాణదుర్గం సబ్ జైలును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ జిల్లా జడ్జి శ్రీనివాస్ తనిఖీ చేశారు. జైలులో ఉన్న బ్యారెక్‌లు, వంటగది, టాయిలెట్లు, స్టోర్ రూంలను పరిశీలించారు. అనంతరం జైలు సిబ్బంది, ఖైదీల వివరాలపై ఆరా తీశారు. జైలులో ఉన్న ఖైదీలతో సమావేశం నిర్వహిం చారు. జైలులో పరిస్థితులను అడిగి తెలుసుకు న్నారు. ఖైదీలు దరఖాస్తు చేసుకుంటే న్యాయ సహాయం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో న్యాయవాదులు కరణం తిప్పేస్వామి,దేవేంద్ర, దాదాఖలందర్,ముత్యాలు,హనుమంతరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

హనుమంత వాహనంపై నృసింహుడి విహారం



ఉరవకొండ: పెన్నహోబిలం లక్ష్మీ నృసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా సాగుతు న్నాయి. ఉత్సవాల్లో భాగంగా శ్రీవారు శని వారం హనుమంత వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామికి మహాభిషే కం, బలిహరణ, మంగళహారతి, దీక్షాహోమం, ఉత్సవ నిత్యహోమం కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం భూదేవి, శ్రీదేవి సమేతంగా స్వామిని ఊరేగింపుగా తీసుకొచ్చి ప్రత్యేకంగా అలంకరించిన హనుమంత వాహనంపై ఆశీనులను గావించారు. ఆలయ మాడవీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో ఉత్సవదాతలు మాజీ జెడ్పీటీసీ గుర్రం సుధాకర్, గుర్రం రవీంద్రనాథ్, ఆలయ ఈఓ విజయ్‌కుమార్, ప్రధాన అర్చకులు ద్వారకానాథ్‌చార్యులు, బాలాజీస్వామి పాల్గొన్నారు.



విడపనకల్లు మండలం పాల్తూరు-దర్గాహొన్నూరు మార్గంలో పెద్ద వంకలో ఉధృతంగా ప్రవహిస్తున్న వరద నీరు



బొమ్మనహాళ్ మండలం ఉద్దేహాళ్ వద్ద ప్రవహిస్తున్న వేదావతి హగరి నది

దంచికొట్టిన వాన

- కళ్యాణదుర్గంలో అత్యధికంగా 86.4 మి.మీ వర్షపాతం
- 29 మండలాల పరిధిలో వాన
- గాలివానకు పలు చోట్ల ఉద్యాన పంటలకు నష్టం

అనంతపురం అగ్రికల్చర్: జిల్లావ్యాప్తంగా వాన దంచికొట్టింది. శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు ఈదురుగాలులు, వడగండ్లు, ఉరుములు, మెరుపులతో కూడిన వాన పడింది. కళ్యాణదుర్గం మండలంలో అత్యధికంగా 86.4 మి.మీ భారీ వర్షం కురిసింది.కణేకల్లు మండలం లో 70 మి.మీ.,ఉరవకొండ 62.8 మి.మీ., కుందు ర్పి 58.6 మి.మీ., వజ్రకరూరు 46.2 మి.మీ., శెట్టూరు 44.2 మి.మీ., బెళుగుప్ప 36.8 మి.మీ., బొమ్మనహాళ్ 34.2 మి.మీ., గుత్తి 27.4 మి.మీ., గుమ్మఘట్ట 27.2 మి.మీ., రాయదుర్గం 25.6 మి.మీ., బ్రహ్మసముద్రం 25.2 మి.మీ., కూడేరు 20.2 మి.మీ., గార్లదిన్నె 20 మి.మీ మేర వర్షపాతం నమోదైంది. మిగిలిన మండలాల్లో మోస్తరు నుంచి తేలికపాటి వర్షం పడింది. యల్లనూరు, నార్పల మినహా 29 మండలాల పరిధిలో 22.3 మి.మీ సగటు వర్షపాతం నమోదైంది. భారీ వర్షాలతో వాగులు, వంకలు, చెక్‌డ్యాంలు పొం గాయి. రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ముందస్తుగానే విత్తన వేరుశనగ పంపిణీకి శ్రీకారం చుట్టడం, పెట్టుబడి సమస్య లేకుండా రూ.251 కోట్ల మేర ఇన్‌పుట్ సబ్సిడీ అందజేయడంతో ఉత్సాహంగా సాగుకు సన్నద్ధమవుతున్నారు.

ఉద్యాన పంటలకు నష్టం..

ఈదురుగాలులు, వడగండ్ల వానతో చాలా మండ లాల్లో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది. ఉద్యానశాఖ ప్రాథమిక అంచనా మేరకు యల్లనూరు, యాడికి, పెద్దపప్పూరు, కూడేరు, ఆత్మకూరు, బీకేఎస్, నార్పల, పుట్లూరు, కుందుర్పి, శెట్టూరు, కంబదూరు, ఉరవకొండ, అనంతపురం, బెళుగుప్ప, కళ్యాణదుర్గం, బ్రహ్మ సముద్రం, పెద్దవడుగూరు మండలాల పరిధిలో 455 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. రూ.15.61 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు అధి కారులు అంచనా వేశారు. 371 హెక్టార్లలో అరటి తోటలు నేలవాలడంతో రూ.13.15 కోట్ల నష్టం జరిగినట్లు ఆ శాఖ డీడీ నరసింహారావు తెలిపారు.

మరో మూడు రోజులు వర్షాలు

గార్లదిన్నె: జిల్లాలో మరో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఉద్యాన శాఖ డీడీ నరసింహారావు పేర్కొన్నారు. మండల పరిధిలోని పి.కొత్తపల్లిలో గాలివానకు దెబ్బతిన్న మామిడి తోటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాలు కురిసే సమయంలో పండ్ల తోటల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు.



మరువ పారుతున్న ఉరవకొండ మండలంలోని బూదగవి చెరువు



కళ్యాణదుర్గం మండలం చాపిరిలో నేలకొరిగిన వరిపంట



పెద్దపప్పూరు మండలం ముచ్చుకోటలో దెబ్బతిన్న అరటి తోటను పరిశీలిస్తున్న అధికారులు

మళ్లీ చరిత్ర సృష్టించబోతున్నాం

- ఉమ్మడి జిల్లాలోని 14 అసెంబ్లీ, రెండు ఎంపీ సీట్లూ గెలుస్తున్నాం
- టీడీపీ కార్యకర్తలను నిండా ముంచేందుకు ఆ పార్టీ జూదగాళ్ల కొత్త డ్రామా
- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి
- బాబుకు దమ్ముంటే ఎన్ని సీట్లు గెలుస్తారో చెప్పాలి: ఎంపీ మాధవ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, చిత్రంలో ఎంపీ గోరంట్ల మాధవ్, పార్టీ నేతలు

అనంతపురం ఎడ్యుకేషన్: 'రాష్ట్రంలో విశ్వసనీయత-మోసానికి మధ్య ఎన్నికలు జరి గాయి. ఈ ఎన్నికల్లో ప్రజలు విశ్వసనీయతకే పట్టం కట్టారు. ఉమ్మడి జిల్లాలో ఈ సారి 14 అసెంబ్లీ, రెండు ఎంపీ సీట్లూ గెలుస్తున్నాం. మళ్లీ చరిత్ర సృష్టించబోతున్నాం' అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శనివారం నగర శివారులోని హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూపురంలో బాలకృష్ణ చాప చుట్టేశారన్నారు. కుప్పంలో చంద్రబాబు, పిఠాపురంలో పవన్ కల్యాణ్ కూడా ఓడిపోతు న్నారన్నారు. కేవలం నాలుగు సీట్లకు చంద్ర బాబు పరిమితం కాబోతున్నాడన్నారు. జన సేన-బీజేపీ కలిసి మరో ఏడు సీట్లు గెలవబో తున్నాయన్నారు. 'సింహం విదేశాలకు వెళ్లింది, ఒకటో తేదీ దిగుతోంది. 4న జూలు విదిలించబోతోంది' అంటూ సీఎం జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

టీడీపీ జూదగాళ్లను నమ్మొద్దు

వార్ ఇప్పటికే వన్‌సైడ్ అయితే, టీడీపీ జూదగాళ్లు మాత్రం కొత్త డ్రామాకు తెర తీశారని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆ పార్టీ గెలవబోతోందంటూ చోటా మోటా నాయకులకు ఆశలు కల్పించి వారితో అప్పులు చేయించి మరీ పందేలు కట్టిస్తున్నా రని, మరోవైపు ఓడిపోతున్న ఆ పార్టీ అభ్య ర్థులు మాత్రం వైఎస్సార్‌సీపీ తరఫున పందేలు కడుతున్నారని చెప్పారు. ఎన్నికల్లో ఖర్చు చేసిన డబ్బు సంపాదించుకునేందుకు వారే వైఎస్సార్ సీపీ తరఫున పందేలు వేస్తున్నారన్నారు. నాయకుల మాటలు నమ్మి డబ్బు పోగొట్టుకోవ ద్దని, కుటుంబాలను ఇబ్బందుల్లోకి నెట్టొద్దని టీడీపీ కార్యకర్తలకు హితవు పలికారు. ఎన్ని కల్లో కనీసం పోటీ ఇవ్వగలమనే ఆశతోనే చంద్ర బాబు బీజేపీతో జత కట్టారన్నారు.

బాబూ.. ఎన్ని సీట్లు గెలుస్తావో చెప్పు?

ఎంపీ గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ 152కు పైగా ఎమ్మెల్యే, 22కు పైగా ఎంపీ స్థానాలు గెల వబోతున్నామని సీఎం వైఎస్ జగన్ చేసిన ప్రకటనతో టీడీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తుతున్నాయన్నారు. చంద్రబాబుకు నిజంగా ప్రజల పట్ల విశ్వాసం ఉంటే ఎన్ని సీట్లు గెలుస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. బాబును నమ్మి అమాయకులైన చాలామంది కమ్మ వాళ్లు గత ఎన్నికల్లో పందేలు కాసి డబ్బు పోగొట్టుకున్నారన్నారు. కమ్మ కులానికి చంద్ర బాబు చేటులాంటి వారన్నారు. రాజకీయ అజ్ఞాని అయిన తన కుమారుడు ఎక్కడ పత్తా లేకుండా పోతాడోననే భయంతో జనబల మున్న పలువురు కమ్మ యువతకు చంద్ర బాబు టికెట్లు ఇవ్వలేదని ఆరోపించారు. పల్నాడులో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దౌర్జన్యం చేస్తున్నాడంటున్న టీడీపీ నాయకులు ఎందుకు అక్కడ రీ పోలింగ్‌కు డిమాండ్ చేయడం లేదని ప్రశ్నించారు. దీన్ని బట్టే టీడీపీ రిగ్గింగ్‌కు పాల్పడిందనే విషయం అర్థమైపో తోందన్నారు. జూన్ 4 తర్వాత జగన్‌మోహన్ రెడ్డి రెండోసారి ప్రమాణం చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులు కావాలనే రెచ్చగొడు తున్నాయని, వైఎస్సార్‌సీపీ శ్రేణులు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నసన కోట ముత్యాలు, జూటూరు శేఖర్, చిత్రా వెంకటేష్, నరసింహగౌడ్, కుంటిమద్ది రమేష్, పేరూరు మోహన్ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు 320 మంది గైర్హాజరు

- పదో తరగతి హిందీ పరీక్షకు 1,510 మంది డుమ్మా
- పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జెడ్పీ సీఈఓ

అనంతపురం ఎడ్యుకేషన్: ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెం టరీ పరీక్షకు శనివారం జిల్లాలో 320 మంది గైర్హాజ రయ్యారు. ఉదయం జరిగిన మొదటి సంవత్సరం పరీక్షలకు జనరల్ విద్యార్థులు 7,577 మందికి గాను 7,295 మంది హాజరయ్యారు. 282 మంది గైర్హాజర య్యారు. ఒకేషనల్ విద్యార్థులు 598 మందికి గాను 581 మంది హాజరయ్యారు. 17 మంది గైర్హాజర య్యారు. మధ్యాహ్నం జరిగిన ద్వితీయ సంవత్సరం పరీక్షలకు జనరల్ విద్యార్థులు 341 మందికి గాను 325 మంది హాజరయ్యారు. 16 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 198 మందికి గాను 193 మంది హాజరయ్యారు. 5 మంది గైర్హాజరయ్యారు. జిల్లా పరి షత్ సీఈఓ, ఇంటర్ పరీక్షల పరిశీలకులు వైకోమ్ నిదియాదేవి నగరంలోని కొత్తూరు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ఆలమూరు రోడ్డులోని శ్రీ సత్య సాయి జూనియర్ కళాశాల కేంద్రాలను పరిశీలించారు. ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ కమిటీ జిల్లా కన్వీనర్ వెంకటరమణనాయక్ ఐదు, డీఈసీ సభ్యులు ఐదు, ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు నాలుగు, సిట్టింగ్ స్క్వాడ్ నాలుగు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ వైకోమ్ నిదియాదేవి

'పది' హిందీ పరీక్షకు 1,510 మంది గైర్హాజరు..

పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షల్లో భాగంగా శనివారం జరిగిన హిందీ పరీక్షకు జిల్లాలో 1,510 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొత్తం 45 కేంద్రాల్లో పరీక్ష జరగగా 1,680 మందికి గాను 170 మంది మాత్రమే హాజరయ్యారు.

నేత్రపర్వం.. వేంకటరమణుడి కల్యాణోత్సవం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ప్రసన్న వేంకట రమణుడి ఆలయంలో శనివారం స్వామి కల్యాణోత్సవం నేత్రపర్వంగా సాగింది. అనాదిగా వస్తున్న విశిష్ట సంప్రదాయంలో భాగంగా పట్టణానికి చెందిన అరవ రమేష్, జయమ్మ దంపతుల కుమార్తె పద్మావతి (మౌనిక) అనే బాలికతో శ్రీవారి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. ముందుగా బ్రాహ్మణులు, ఆలయ పాలక కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు మేళతాళాలతో పద్మావతిని మార్కండేయస్వామి ఆలయం వద్ద నుంచి కోటలోని శ్రీవారి సన్నిధి వరకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. అనంతరం శ్రీవారి ఉత్సవ విగ్రహం ముందు కూర్చో బెట్టారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య పురోహితులు, వేదపండితుల ఆధ్వర్యంలో వివాహ ఘట్టాన్ని పూర్తి చేశారు.

పోటెత్తిన భక్తులు..

ప్రసన్న వేంకటరమణస్వామి కల్యాణోత్సవాన్ని పురస్కరించుకుని భక్తులు పోటెత్తారు. వైఎస్సార్ సీపీ నేత మెట్టు విశ్వనాథరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, కౌన్సిలర్లు పొరాళ్ల గోవిందరాజులు, శ్రీలక్ష్మి, మాజీ కౌన్సిలర్లు నాగప్ప, రఘురాం, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, అధికారులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా దేవదాయశాఖ ఈఓ నరసింహారెడ్డి, పాలక మండలి అధ్యక్షుడు పాలాక్షిరెడ్డి ఏర్పాట్లు చేయించారు. సూర్యనారాయణశెట్టి స్వీట్ మర్చంట్స్ యజమాని ఆర్.సత్యనారా యణ (బాబు) ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. గౌని ఉపేంద్రరెడ్డి అండ్ బ్రదర్స్, బీఎస్‌టీ తిప్పేస్వామి, ఆనందశెట్టి, వెంక టేశులు, నాగప్ప ఆధ్వర్యంలో లడ్డూ ప్రసాదం పంపిణీ చేశారు.

గరుడ వాహనంపై దర్శనం

కల్యాణోత్సవం అనంతరం సాయంత్రం గరుడ వాహనంపై శ్రీవారు భక్తులకు దర్శన మిచ్చారు. ఉత్సవ విగ్రహం పక్కన బాలిక పద్మావతిని కూర్చోబెట్టి ఊరేగింపు నిర్వహిం చారు. ఆదివారం గజ వాహనోత్సవం, 27న శ్రీవారి బ్రహ్మరథోత్సవం జరుగుతుందని ఆలయ ఈఓ నరసింహారెడ్డి తెలిపారు.



విశేషాలంకరణలో ప్రసన్న వేంకటరమణస్వామి





బాలికను ఊరేగింపుగా తీసుకొస్తున్న పుర ప్రముఖులు,పద్మశాలియ వంశస్తులు, స్వామి వివాహ మహోత్సవాన్ని వీక్షిస్తున్న భక్తులు

సీసీ కెమెరాలు బాగా పనిచేసేలా చూడండి



స్ట్రాంగ్‌రూముల వద్ద భద్రత గురించి పోలీసు అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్, చిత్రంలో ఎస్పీ గౌతమి శాలి

అనంతపురం అర్బన్: స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు బాగా పనిచేసేలా చూడాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.వినోద్ కుమార్ సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.శనివారం ఆయన జేఎన్‌టీయూని ఎస్పీ గౌతమి శాలితో కలిసి సందర్శించారు. స్ట్రాంగ్‌రూముల వద్ద భద్రతను, కౌంటింగ్ కేంద్రాల్లో చేపట్టిన పనులను తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ అవసరమైన చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ అంతా పోలీసు కంట్రోల్ రూమ్ నుంచి జరిగేలా చూడాలన్నారు. వర్షం వస్తే స్ట్రాంగ్ రూముల్లోకి నీరు చేరకుండా ఏర్పాటు చేసిన టార్పాలిన్లను తరచూ పరిశీలిస్తూ ఉండాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. కాన్ఫరెన్స్ హాలులో సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని చెప్పారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి ఎవరూ సెల్ ఫోన్లు, సిగరెట్లు, అగ్గిపెట్టెలు వంటివి తీసుకెళ్లకుం డా తనిఖీ చేయాలన్నారు. కార్యక్రమంలో నగర పాలక కమిషనర్ మేఘస్వరూప్, ఏఎస్పీ లక్ష్మినా రాయణరెడ్డి, నోడల్ అధికారులు అప్పాజి, ఓబు ళరెడ్డి, గురుస్వామిశెట్టి, డీఎస్పీ మునిరాజు, సీఐలు రెడ్డప్ప, ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

క్లుప్తంగా

మార్పుకు ప్రతినిధులుగా ఉండండి

- మాసికా మహోత్సవ్‌లో ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి



అమ్మాయిలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న పీడీ శ్రీదేవి

ఉరవకొండ: అమ్మాయిలు రుతుక్రమాన్ని నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మార్పుకు ప్రతినిధులుగా ఉండాలని ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి సూచించారు. శనివారం పట్టణంలోని 10వ వార్డు అంగన్‌వాడీ కేంద్రం వద్ద కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మాసికా మహోత్సవ్ (పీరియడ్ ఫెస్టివల్) కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ పీడీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈనెల 21 నుంచి 28 వరకు యుక్త వయస్సు అమ్మాయిలు రుతుక్రమం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తోందన్నారు. అమ్మాయిల్లో వచ్చే పీరియడ్స్‌ను సమాజంలో చాలా మంది నిషేధిత అంశంగా చూస్తున్నారన్నారు. ఇలాంటి ఆలోచనను మార్చడానికి కేంద్రం ఈకార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అమ్మాయిల్లో వచ్చే సహజమైన శారీరక పక్రియ పీరియడ్స్ అని, దీన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, వైద్యసిబ్బంది, వైకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

వసతిగృహ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

అనంతపురం రూరల్: విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వసతిగృహాల్లో 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి 3 వ తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈమేరకు ఆ శాఖ ఏడీ అబ్దుల్ రసూల్ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. అనంతపురంలోని హెచ్చెల్సీ కాలనీలో ఉన్న బాలుర వసతి గృహంలో 100 సీట్లు, అరవింద్ నగర్‌లో ఉన్న బాలికల వసతిగృహంలో 50 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. వివరాలకు 9177766540, 94927760438 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

● వజ్రాల వేట ప్రారంభం

వజ్రకరూరు మండల పరిసర ప్రాంతాల్లో వజ్రాల వేట ప్రారంభమయ్యింది. తొలకరి వర్షాలు ప్రారంభం కావడంతో స్థానికులతో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వివిధ ప్రాంతాలు, కర్నూల్, కడప, కర్ణాటక, తెలంగాణ తదితర ప్రాంతాల నుంచి శనివారం వందల సంఖ్యలో ప్రజలు తరలివచ్చి వజ్రాలు వెతకడం ప్రారంభించారు. పలువురు కార్లలో వచ్చి వజ్రాలు వెతకడం కనిపించింది. చంటి బిడ్డలనుసైతం ఎత్తుకుని వచ్చి వజ్రాలు వెతకడం విశేషం. దీంతో ఆ ప్రాంతం జాతరను తలపించింది. ఇక్కడ లభించే చిన్న వజ్రమైనా రూ. లక్షల్లో విలువ చేస్తుంది. ఏటా ఈ ప్రాంతంలో 20 నుంచి 40 దాకా వజ్రాలు లభ్యమవుతాయని సమాచారం.

– వజ్రకరూరు



అన్నా ఇది వజ్రమేనా?!



అదృష్టం వరించాలంటే ప్రతి రాయీ పట్టి చూడాల్సిందే!



అక్కా మన బతుకు 'మెరిసేనా'?



ఈ వాహనాల్లో వచ్చింది వజ్రాలకోసమేనోయ్..

టీబీ డ్యాంకు మొదలు కాని ఇన్‌ఫ్లో

బొమ్మనహాళ్: కర్ణాటకలోని హొస్పేట్ వద్ద ఉన్న తుంగభద్ర జలాశయానికి ఇన్‌ఫ్లో ఇంకా మొదలు కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గతేడాది ఇదే సమయంలో అకాల వర్షాల కారణంగా అడపాదడపా జలాశయానికి వరద నీరు చేరింది. గతేడాది మే 7 నుంచి డ్యాంలో నీటి చేరిక మొదలై ఈ సమయానికి 1.035 క్యూసెక్కుల నీరు డ్యాంలోకి వస్తుండగా 4.200 టీంఎసీలు నిల్వ ఉండేది. అయితే ఈ ఏడాది ఇప్పటికీ ఇన్‌ఫ్లో జీరో ఉండగా నీటి నిల్వ 3.365 ఎంసీటీలుగా ఉంది. జలాశయం నుంచి అన్ని కాలువలకు నీటి విడుదలను నిలిపి వేసి కేవలం రాయబసవన కాలువకు 12 క్యూసెక్కుల నీటిని మాత్రమే వదులుతున్నారు. కొద్ది రోజులుగా నీటి నిల్వలో మార్పు కనబడకపోగా ఆవిరి రూపంలో నీటి మట్టం తగ్గుతోంది. శనివారం డ్యాంలో 1577.47 అడుగుల వద్ద 3.365 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జూన్ మొదటి వారం నుంచి జలాశయానికి నీటి చేరిక మొదలయ్యే అవకాశాలున్నట్లు టీబీ బోర్డు అధికారులు తెలిపారు.



తుంగభద్ర జలాశయం

767 మంది బైండోవర్

అనంతపురం: సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న 767 మందిని పోలీసులు శనివారం బైండోవర్ చేశారు. అలాగే 149 మంది హిస్టరీ షీటర్లు, ట్రబుల్ మాంగర్స్‌కు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎనిమిది ప్రాంతాల్లో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించారు. కేంద్ర సాయుధ బలగాలతో 15 చోట్ల ఫ్లాగ్‌మార్చ్ చేశారు. అనంతపురం నగరంలోని నేతాజీ నగర్, శారదానగర్, ఎల్‌ఐసీ కాలనీ, చిన్మయ నగర్, భైరవ నగర్‌లో పోలీసుల కవాతు నిర్వహించారు.

దొంగ అరెస్టు

గుంతకల్లుటౌన్: పట్టణంలో తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న స్థానిక ఉమామహేశ్వర్‌నగర్‌కు చెందిన నల్లబోతుల వాసును వన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. వన్‌టౌన్ సీఐ రామసుబ్బయ్య తెలిపిన వివరాలు.. గతనెల 19న ప్రశాంతినగర్‌లోని రైల్వే క్వార్టర్స్‌లో చోరీ జరిగింది. నల్లబోతుల వాసు ఈ చోరీ చేసినట్లు పోలీసులు నిర్ధారించుకుని అతడిపై నిఘా పెట్టారు. పక్కా సమాచారం మేరకు శనివారం ఉదయం హజరత్ మస్తానయ్య దర్గా వద్ద దొంగలించబడిన ఓ హోండా యాక్టివాపై వెళ్తున్న వాసును సీఐ, సిబ్బంది పట్టుకుని విచారించారు. రైల్వే క్వార్టర్స్‌తో పాటు అనంతపురం త్రీటౌన్ పరిధిలోని ఓ ఇంట్లో చోరీకి పాల్పడినట్లు అతడు అంగీకరించాడు. చోరీ చేసిన 1.91 గ్రాముల బంగారు నగలు, 28.55 గ్రాముల వెండి, హోండా యాక్టివా వాహనం, సామ్‌సంగ్ ఎల్‌ఈడీ టీవీ, సామ్‌సంగ్ ట్యాబ్, మిక్సీ, కొత్తదుస్తులను స్వాధీనం చేసుకుని నిందితుడిని కోర్టులో హాజరుపర్చినట్లు సీఐ తెలిపారు.



రికవరీ చేసిన వస్తువులను చూపుతున్న పోలీసులు

బ్రిడ్జిపై నుంచి పడి హమాలీ మృతి

బుక్కరాయసముద్రం: స్థానిక హమాలీ కాలనీ సమీపంలోని బర్దన్ కాలనీ వద్ద ఓ హమాలీ బ్రిడ్జిపై నుంచి కాలువలోకి పడి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. బీకేఎస్ పంచాయతీ పరిధిలోని బర్దన్ కాలనీలో నివాసం ఉంటున్న నాగరాజు(58) నగరంలో హమాలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవాడు. ఇతనికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. నాగరాజు శుక్రవారం రాత్రి పనులు ముగించుకుని ఇంటికి నడుచుకుంటూ వస్తుండగా బర్దన్ కాలనీ సమీపంలో హెచ్‌ఎల్‌సీ కెనాల్ బ్రిడ్జిపై నుంచి దాటుతుండగా ప్రమాదవశాత్తు కింద పడిపోవడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స ఫలించకపోవడంతో అక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.



మృతి చెందిన నాగరాజు

కోనుప్పలపాడు దాడి ఘటనలో 24 మందికి రిమాండ్

యాడికి: కోనుప్పలపాడు గ్రామంలో ఈనెల 13న ఎన్నికల సందర్భంగా వైఎస్సార్‌సీపీ నేతలపై టీడీపీ నాయకులు దాడి చేసిన ఘటనలో శనివారం 24 మందిని రిమాండ్‌కు తరలించామని, మరో ఇద్దరు పరారీలో ఉన్నారని సీఐ నాగార్జునరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ నాయకులు గంగిరెడ్డి, చంద్ర, బాలకృష్ణపై టీడీపీకి చెందిన కేశవ, శేఖర్, రామకృష్ణ, చంద్ర, చంద్రమోహన్, రామాంజనేయులు, రాజా, నాగార్జున, వీరాంజనేయులు, రాజు, లక్ష్మి నారాయణ, సింహాద్రి, గజ్జల నాగార్జున, మద్దిలేటి, మోహన్, జనార్దన, ప్రభాకర్‌రెడ్డి, గరుడ శేఖర్, కంబగిరి స్వామి, రామకృష్ణ, నారాయణ స్వామి, నరేష్, రామకృష్ణ, శివ రాళ్లు విసిరి కట్టెలతో కొట్టి గాయపరిచారన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను రిమాండుకు తరలించినట్లు సీఐ వివరించారు.

ఎస్పీ ఆకస్మిక తనిఖీ



సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ గౌతమి శాలి

అనంతపురం: పోలీసు హెడ్ క్వార్టర్స్‌లోని వివిధ విభాగాలను జిల్లా ఎస్పీ గౌతమి శాలి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. స్పెషల్ బ్రాంచ్, ఐటీ కోర్ టీం, డీసీఆర్బీ, ఎలక్షన్ సెల్, పోలీస్ కంట్రోల్ రూం, ఈ సర్వేలెన్స్, సైబర్‌సెల్, డయల్ -100 విభాగాలను పరిశీలించి.. సిబ్బంది పనితీరు, నిర్వహణపై సమీక్షించారు. సమయపాలన పాటిస్తూ.. కేటాయించిన పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ ఆర్. విజయభాస్కర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సీఐ జాకీర్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ నేతపై టీడీపీ నేతల దాడి

బుక్కరాయసముద్రం: చెన్నంపల్లిలో వైఎస్సార్‌సీపీ నేతపై టీడీపీ నాయకులు దాడి చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత విశ్వనాథ్‌రెడ్డి అదే గ్రామానికి చెందిన టీడీపీ నేత వెంకటరామిరెడ్డి మధ్య వివాదం తలెత్తింది. ఇరువురి మధ్య మాటామాట పెరిగి ఘర్షణ పడ్డారు. విశ్వనాథ్‌రెడ్డిపై వెంకటరామిరెడ్డితోపాటు టీడీపీ నాయకులు రామచంద్రారెడ్డి, ఓబిరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి దాడి చేసి తీవ్రంగా కొట్టారు. దీంతో బాధితుడిని స్థానికులు 108లో అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

ఎన్నికల విధులకు అదనంగా ముగ్గురు పోలీస్ అధికారులు

అనంతపురం: ఎన్నికల కౌంటింగ్, ఆ తర్వాత శాంతి భద్రతలు కొనసాగించేందుకు ముగ్గురు పోలీస్ అధికారులను అదనంగా కేటాయించారు. ఖరీముల్లా షరీఫ్ (ఎస్పీ విజిలెన్స్), డి. శ్రీహరి రాజు (డీఎస్పీ, ఏసీబీ), సీహెచ్. విజయ భాస్కర రావు (డీఎస్పీ, రైల్వేస్)ను జిల్లాకు కేటాయించారు. వీరు అనంతపురం జిల్లా ఎస్పీకి రిపోర్ట్ చేసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

అసిస్టెంట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



తహసీల్దార్ కార్యాలయం వద్ద అధికారులతో మాట్లాడుతున్న అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న

శెట్టూరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. మండల సర్వేయర్ ఇతర సిబ్బంది గైర్హాజరవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యాయలంలోని రికార్డుల గది, వీఆర్‌ఓల గది, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణను పరిశీలించారు. సిటిజన్ చార్ట్, కార్యాలయం బయట నేమ్ బోర్డు ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికల విధుల పేరుతో విధులకు డుమ్మా కొట్టొద్దని, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. తహసీల్దార్ శ్రీదేవి, డిప్యూటీ తహసీల్దార్ మహేశ్వరరెడ్డి, వీఆర్‌ఓలు ఉన్నారు.

31న వ్యాసరచన పోటీలు

అనంతపురం టౌన్: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 31న విద్యార్థులకు కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్వ, పోస్టర్ రూపకల్పన పోటీలను నిర్వహించనున్నారు. ఈమేరకు మండలి ఇంజినీర్ పీవీ కిషోర్‌రెడ్డి శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 31న ఉదయం 9 గంటలకు జిల్లా సైన్స్ సెంటర్‌లో నిర్వహించే పోటీలకు ఆసక్తి ఉన్న 6వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులు హాజరు కావాలని సూచించారు. పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులతోపాటు సర్టిఫికెట్లను అందజేయనున్నట్లు తెలిపారు.

● 'సాగు'బాట

వర్షం రాకతో ముంగిళ్లు చల్లబడ్డాయి. రైతులు వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. మృగశిర కార్తె ప్రవేశంలోనే విత్తు వేసేందుకు పొలాలను దుక్కి చేసే పనుల్లో నిమగ్నమయ్యారు. వాతావరణ పరిస్థితులు కూడా రైతుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అన్ని విధాలుగా సహకరిస్తుండడంతో ఈ ఖరీఫ్‌లో ఇప్పటికే పొలాల్లో వేసవి దుక్కులు ఊపందుకున్నాయి.

– సాక్షి ఫొటోగ్రాఫర్, అనంతపురం



కమ్మూరు వద్ద ట్రాక్టర్‌తో పొలాన్ని దుక్కి చేస్తున్న దృశ్యం



కట్టకిందపల్లిలో సేద్యం చేస్తున్న రైతు



పొలం పనులు ముగించుకుని ఇంటి దారి పట్టిన రైతన్న

డెంగీ కేసు నమోదు..

అనంతపురం కార్పొరేషన్: నగరంలో ఓ డెంగీ కేసు నమోదైంది. నాల్గో రోడ్డు అమ్మవారి దేవాలయం సమీపంలో ఉన్న ఓ 48 ఏళ్ల మహిళకు డెంగీ నిర్ధారణ అయ్యింది. దీంతో ఎంహెచ్ఓ డాక్టర్ విష్ణుమూర్తి బాధిత మహిళ ఇంటికి వెళ్లారు. అందుబాటులో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రంలో రెగ్యులర్‌గా చూపించుకోవాలని సూచించారు. ఏమైనా సమస్య ఉంటే తనకు ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేయాలని ఏఎన్ఎంను ఆయన ఆదేశించారు. అనంతరం 4వ రోడ్డులో దోమకాటు నివారణ చర్యలు చేపట్టారు. కాలువల్లో స్ప్రేయింగ్ చేయించారు.

వసతి గృహ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

అనంతపురం రూరల్: విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వసతిగృహాల్లో 2024- 25 విద్యాసంవత్సరానికి సంబంధించి 3 వ తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈమేరకు ఆ శాఖ ఏడీ అబ్దుల్ రసూల్ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. అనంతపురంలోని హెచ్చెల్సీ కాలనీలో ఉన్న బాలుర వసతి గృహంలో 100 సీట్లు, అరవింద్ నగర్‌లో ఉన్న బాలికల వసతిగృహంలో 50 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. వివరాలకు 9177766540, 94927760438 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఎస్పీ ఆకస్మిక తనిఖీ

అనంతపురం: పోలీసు హెడ్ క్వార్టర్స్‌లోని వివిధ విభాగాలను జిల్లా ఎస్పీ గౌతమి శాలి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. స్పెషల్ బ్రాంచ్, ఐటీ కోర్ టీం, డీసీఆర్బీ, ఎలక్షన్ సెల్, పోలీస్ కంట్రోల్ రూం, ఈ సర్వేలెన్స్, సైబర్‌సెల్, డయల్ -100 విభాగాలను పరిశీలించి.. సిబ్బంది పనితీరు, నిర్వహణపై సమీక్షించారు. సమయపాలన పాటిస్తూ.. కేటాయించిన పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ ఆర్. విజయభాస్కర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సీఐ జాకీర్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

31న వ్యాసరచన పోటీలు

అనంతపురం టౌన్: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 31న విద్యార్థులకు కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్వ, పోస్టర్ రూపకల్పన పోటీలను నిర్వహించనున్నారు. ఈమేరకు మండలి ఇంజినీర్ పీవీ కిషోర్‌రెడ్డి శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 31న ఉదయం 9 గంటలకు జిల్లా సైన్స్ సెంటర్‌లో నిర్వహించే పోటీలకు ఆసక్తి ఉన్న 6వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులు హాజరు కావాలని సూచించారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులతోపాటు సర్టిఫికెట్లను అందజేయనున్నట్లు తెలిపారు.

• వజ్రాల వేట ప్రారంభం

వజ్రకరూరు మండల పరిసర ప్రాంతాల్లో వజ్రాల వేట ప్రారంభమయ్యింది. తొలకరి వర్షాలు ప్రారంభం కావడంతో స్థానికులతో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వివిధ ప్రాంతాలు, కర్నూల్, కడప, కర్ణాటక, తెలంగాణ తదితర ప్రాంతాల నుంచి శనివారం వందల సంఖ్యలో ప్రజలు తరలి వచ్చి వజ్రాలు వెతకడం ప్రారంభించారు. పలువురు కార్లలో వచ్చి వజ్రాలు వెతకడం కనిపించింది. చంటి బిడ్డలనుసైతం ఎత్తుకుని వచ్చి వజ్రాలు వెతకడం విశేషం. దీంతో ఆ ప్రాంతం జాతరను తలపించింది. ఇక్కడ లభించే చిన్న వజ్రమైనా రూ. లక్షల్లో విలువ చేస్తుంది. ఏటా ఈ ప్రాంతంలో 20 నుంచి 40 దాకా వజ్రాలు లభ్యమవుతాయని సమాచారం. – వజ్రకరూరు



అన్నా ఇది వజ్రమేనా?!



అదృష్టం వరించాలంటే ప్రతి రాయీ పట్టి చూడాల్సిందే!



అక్కా మన బతుకు 'మెరిసేనా?



ఈ వాహనాల్లో వచ్చింది వజ్రాలకోసమేనోయ్..

'కల్లూరు' వంటి త్యాగధనులు మళ్లీ పుట్టరు

అనంతపురం కల్చరల్: విశిష్టమైన వ్యక్తిత్వంతో, అపారమైన త్యాగగుణంతో జిల్లాకు ఎనలేని కీర్తి తీసుకొచ్చిన కల్లూరు సుబ్బారావు వంటి మహోన్నత వ్యక్తులు మళ్లీ పుట్టరని సీనియర్ న్యాయవాది పి.గురుప్రసాద్, ఎల్కేపీ కార్యదర్శి పద్మజ అన్నారు. కల్లూరు సుబ్బారావు జయంత్యుత్సవాలను శనివారం లలిత కళాపరిషత్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఎల్కేపీ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ గాజుల వెంకట సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు కళాకారులు మాట్లాడారు. రాయలసీమలోనే తొలి రాజకీయ ఖైదీ అయిన సుబ్బారావు తన జీవితాంతం దేశభక్తితో జీవించారన్నారు. ఆయన స్ఫూర్తితోనే నీలం సంజీవరెడ్డి, ఐదుకల్లు సదాశివన్, తరిమెల నాగిరెడ్డి వంటివారు రాజకీయాల్లో రాణించారన్నారు. వారి త్యాగానికి హద్దులు లేవన్నారు. సొంత స్థలాన్ని లలిత కళాపరిషత్‌కు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి ధారాదత్తం చేసిన అభినవ కర్ణులని కొనియాడారు. తొలుత ఎల్కేపీ ప్రాంగణంలో ఉన్న కల్లూరు సుబ్బారావు విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యకర్త, సీనియర్ రచయిత తరిమెల అమరనాథరెడ్డిని కల్లూరు సుబ్బారావు అవార్డుతో సత్కరించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో రంగస్థల సీనియర్ నటులు రామగోవిందు, సోమిరెడ్డి, దయానంద్ ఆనంద్, ఆచార్య సుధాకరబాబు, అస్లాం బాషా తదితరులు పాల్గొన్నారు.



కల్లూరు పురస్కారం అందుకుంటున్న అమరనాథరెడ్డి

వైఎస్సార్‌సీపీ నేతపై దాడి

బుక్కరాయసముద్రం: చెన్నంపల్లిలో వైఎస్సార్‌సీపీ నేతపై టీడీపీ నాయకులు దాడి చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నేత విశ్వనాథ్‌రెడ్డి అదే గ్రామానికి చెందిన టీడీపీ నేత వెంకటరామిరెడ్డి మధ్య వివాదం తలెత్తింది. ఇరువురి మధ్య మాటామాట పెరిగి ఘర్షణ పడ్డారు. విశ్వనాథ్‌రెడ్డిపై వెంకటరామిరెడ్డితోపాటు టీడీపీ నాయకులు రామచంద్రారెడ్డి, ఓబిరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి దాడి చేసి తీవ్రంగా కొట్టారు. బాధితుడిని స్థానికులు 108లో అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

ఎన్నికల విధులకు అదనంగా ముగ్గురు పోలీస్ అధికారులు

అనంతపురం: ఎన్నికల కౌంటింగ్,ఆ తర్వాత శాంతి భద్రతలు కొనసాగించేందుకు ముగ్గురు పోలీస్ అధికారులను అదనంగా కేటాయించారు. ఖరీముల్లా షరీఫ్ (ఎస్పీ విజిలెన్స్), డి. శ్రీహరి రాజు (డీఎస్పీ, ఏసీబీ), సీహెచ్. విజయ భాస్కర రావు (డీఎస్పీ, రైల్వేస్)ను జిల్లాకు కేటాయించారు. వీరు జిల్లా ఎస్పీకి రిపోర్ట్ చేసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

రైతు ఆత్మహత్య



సాకే ఓబులేసు (ఫైల్)

రాప్తాడురూరల్: అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామానికి చెందిన రైతు సాకే ఓబులేసు (42) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు...సాకే ఓబులేసు తనకున్న పొలంలో వివిధ పంటల సాగుకు, కుటుంబ నిర్వహణ కోసం పలుచోట్ల అప్పులు చేశాడు. అప్పుల బాధ తాళలేక శుక్రవారం గ్రామ సమీపంలోని ఓ తోటలో పురుగుల మందు సేవించాడు. సమీపంలో ఉన్న వారు గుర్తించి వెంటనే అనంతపురం సర్వజన ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య శివమ్మ, కుమారులు అశోక్, మనోజ్, కుమార్తె అంజలి ఉన్నారు. సమాచారం అందుకున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దుగుమర్రి గోవిందరెడ్డి, సర్పంచ్ ప్రశాంత్‌కుమార్, ఉపసర్పంచ్ కేపీ ఓబులేసు, ఎంపీటీసీ సభ్యులు రాగే రేవతిపెద్దప్ప, హోతూరు సుధీర్‌రెడ్డి తదితరులు ఓబులేసు మృతదేహానికి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

బాల్య వివాహాలతో అనర్థం

రాప్తాడు: బాల్య వివాహాల వల్ల అనర్థాలు కలుగుతాయని, ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ఐసీడీఎస్ సీడీపీఓ ధనలక్ష్మి అన్నారు. శనివారం రాప్తాడులోని అంగన్‌వాడీ కేంద్రంలో కిశోర బాలికలతో మాసికా మహోత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. సీడీపీఓ మాట్లాడుతూ పేదరికం, ఇతర ఇబ్బందులతో తల్లిదండ్రులు ఆడ పిల్లలను భారంగా చూడరాదన్నారు. బాల్య వివాహాల నిర్మూలనను అందరూ బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎక్కడైనా బాల్య వివాహలు జరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. అమ్మాయిలకు 18 ఏళ్లు, అబ్బాయిలకు 21 ఏళ్ల లోపు వివాహలు చేయరాదన్నారు. బాల్య వివాహలు చేసిన వారికి రూ.లక్ష జరిమానాతో పాటు రెండేళ్ల జైలు శిక్ష ఉంటుందని హెచ్చరించారు. కిశోర బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు రుతుక్రమ శుభ్రత పాటించాలన్నారు. నెలసరి సమయంలో మంచి శక్తినిచ్చే ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. కిశోర బాలికలు రక్తహీనత రాకుండా ఐరన్ టాబ్లెట్లు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ శివప్రసాద్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు నాగరత్న, హేమలత, ఏఎన్ఎం గొల్ల అనిత, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, కిశోర బాలికలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఆహ్లాద వాతావరణంలో వేరుశనగ పంపిణీ

అనంతపురం అగ్రికల్చర్: ఆహ్లాదకరమైన వాతావరణం మధ్య రైతులకు విత్తన వేరుశనగ పంపిణీ జరుగుతోందని అనంతపురం డివిజన్ ఏడీఏ ఎం.రవి, రూరల్ ఏఓ శశికళ తెలిపారు. డివిజన్, మండల పరిధిలో ప్రతి ఆర్బీకేలోనూ అవసరమైన మేరకు విత్తనం అందుబాటులో ఉన్నందున రైతులకు ఇబ్బంది లేకుండా అందిస్తున్నట్లు తెలిపారు. 74 శాతం అవుటన్, 9 శాతం తేమ, 94 శాతం ఫిజికల్ ప్యూరిటీ లాంటి నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఏపీ సీడ్స్ ద్వారా నాణ్యమైన విత్తనం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఇంటికి వెళ్లిన తర్వాత నాణ్యత లేకుంటే వెనక్కి ఇవ్వాలని రైతులకు చెబుతున్నామన్నారు. ఎక్కడా అలాంటి సమస్య ఉత్పన్నం కాలేదని తెలిపారు. ఒక వైపు ప్రాసెసింగ్ ప్లాంట్లకు వెళ్లి విత్తనశుద్ధిని పరిశీలిస్తూనే మరోవైపు ప్రతి ఆర్బీకేకు వెళ్లి పంపిణీ పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. శనివారం కూడా ఉప్పరపల్లి, ఇటుకలపల్లి, కురుగుంట, కామారుపల్లి ఆర్బీకేలను సందర్శించారు. ఇందులో ఏఈఓలు మురళీక్రిష్ణ, అలేఖ్య, ఆర్బీకే అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు. పంట సాగు చేసే రైతులందరూ విత్తన వేరుశనగను సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ, ఏఓ సూచించారు.



టెంకాయ పట్టలు, మామిడితోరణాలతో అలంకరించిన ఉప్పరపల్లి ఆర్బీకేలో రైతులకు విత్తన వేరుశనగ పంపిణీ

767 మంది బైండోవర్

అనంతపురం: సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న 767 మందిని పోలీసులు శనివారం బైండోవర్ చేశారు. అలాగే 149 మంది హిస్టరీ షీటర్లు, ట్రబుల్ మాంగర్స్‌కు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎనిమిది ప్రాంతాల్లో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించారు. కేంద్ర సాయుధ బలగాలతో 15 చోట్ల ఫ్లాగ్‌మార్చ్ చేశారు. అనంతపురం నగరంలోని నేతాజీ నగర్, శారదానగర్, ఎల్ఐసీ కాలనీ, చిన్మయ నగర్, భైరవ నగర్‌లో పోలీసుల కవాతు నిర్వహించారు.

గ్రామాల్లో ప్రశాంత వాతావరణమే లక్ష్యం

ఆత్మకూరు: ఎన్నికల నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణం కల్పించడమే తమ లక్ష్యమని ఆత్మకూరు ఎస్ఐ మునీర్ అహమ్మద్ తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని ఆత్మకూరు, సిద్దరాంపురం, ముట్టాల, గొరిదిండ్ల వంటి సమస్యాత్మక గ్రామాల్లో పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. కౌంటింగ్ రోజు గ్రామాల్లో ఎలాంటి గొడవలు, అల్లర్లు జరగకుండా చూడటమే తమ లక్ష్యమన్నారు.

వేలం పాట వాయిదా

అనంతపురం కల్చరల్: నగరంలోని మొదటిరోడ్డు కాశీవిశ్వేశ్వర కోదండరామాలయం ప్రాంగణంలోని మల్టీ ఫంక్షన్ హాలు, కల్యాణ మండపంతో పాటు సప్లయర్స్ సామాను బాడుగకు ఇచ్చేందుకు, లైటింగ్ డెకరేషన్, పూల అలంకరణ తదితర వాటిపై హక్కు కోసం వేలం పాట వాయిదా పడింది. శనివారం నిర్వహించిన వేలం పాటలో దేవస్థానానికి సరైన ఆదాయమందించే పాట లేనందున వాయిదా వేసినట్లు దేవదాయశాఖ తనిఖీ అధికారి లక్ష్మీనారాయణ, ఈఓ సాకే రమేష్‌బాబు తెలిపారు.

వ్యక్తి దారుణ హత్య



మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

అనంతపురం: నగరంలోని రెండో రోడ్డులో ఓ వ్యక్తి దారుణహత్యకు గురయ్యాడు. వివరాలు.. రహమత్‌నగర్‌లో నివాసం ఉంటున్న జయపాల్ నాయక్ (45) రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవారు. శనివారం రెండో రోడ్డులో బైకుపై వెళ్తున్న ఈయనను వెనుక నుంచి గుర్తు తెలియని వ్యక్తి ఆటోతో గుద్దాడు. దీంతో కిందపడిన ఆయనపై అక్కడే ఉన్న సిమెంట్ దిమ్మెతో బలంగా బాదారు. తీవ్రగాయాలైన జయపాల్ నాయక్ అక్కడికక్కడే మరణించారు. ఘటనాస్థలిని డీఎస్పీ ప్రతాప్, త్రీ టౌన్ సీఐ ధరణి కిశోర్, ఫోర్త్ టౌన్ సీఐ ఆర్. ప్రతాప్ రెడ్డి పరిశీలించారు. ఆటో (ఏపీ 02 డీహెచ్2934)ను స్వాధీనం చేసుకున్నారు. ఆటో డ్రైవర్ భార్యతో జయపాల్ నాయక్ వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నట్లు సమాచారం. దీంతో డ్రైవర్ తన ఆటోతోనే గుద్ది హత్య చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాధిత కుటుంబానికి 'అమ్మ' చేయూత



మద్దిలేటి భార్యాబిడ్డలకు ఆర్థికసాయం, నిత్యావసరాలు అందిస్తున్న తరిమెల రమణారెడ్డి

అనంతపురం కల్చరల్: బుక్కరాయసముద్రం మండలం దయ్యాలకుంట గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ మద్దిలేటి కుటుంబానికి 'అమ్మ' స్వచ్ఛంద సంస్థ అండగా నిలిచింది. మద్దిలేటి ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన ప్రమాదంలో చనిపోయాడు. దీంతో భార్య మానస, పిల్లలు దర్శిని, లోషిత రోడ్డునపడ్డారు. వారి పరిస్థితిని తెలుసుకున్న 'అమ్మ' సంస్థ నిర్వాహకుడు తరిమెల రమణారెడ్డి అండగా నిలిచారు. దినకర్మలకు తక్షణ సాయంగా రూ.20 వేలు అందించడమే కాకుండా బ్యాంకు రుణం రూ.35 వేలు తీర్చేశారు. దాంతో పాటు కొన్ని నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులు, మానస సొంతకాళ్లపై నిలబడడానికి వీలుగా కుట్టుమిషన్ అందించారు. పిల్లల చదువులకు, వైద్య ఖర్చులకు కూడా సాయమందిస్తానని రమణారెడ్డి భరోసా ఇచ్చారు.

ఖాజా బందే నవాజ్ ఉరుసు



అన్నదానం చేస్తున్న మేయర్ వసీం తదితరులు

అనంతపురం కల్చరల్: హజరత్ ఖాజా బందే నవాజ్ ఉరుసు మహోత్సవం శనివారం అనంతపురంలో ఘనంగా జరిగింది. నవాజ్ వెల్ఫేర్ ట్రస్టు వ్యవస్థాపకుడు రహిమాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మేయర్ వసీం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సేవా కార్యక్రమాలు సమాజ పురోగతికి దోహదపడతాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైఫుల్లాబేగ్, కార్పొరేటర్ కమల్‌భూషణ్, నాయకులు కట్టుబడి తానీషా, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం డివిజన్